నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
29 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

## ఐదేళ్ళు ప్రజలను జలగల్లా పీక్కుతిన్నారు

రాష్ట్రంలో ఎక్కడి సమస్యలు అక్కడే

ప్రజల సమస్యల పట్ల పూర్తి నిర్లక్ష్యం

జగన్‌లా నీచపు రాజకీయాలు చేయం

ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతాం

పొదిలి-మర్రిపూడి రహదారి ఏర్పాటుకు కృషి చేస్తా

మీడియాతో మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయస్వామి




మర్రిపూడి, మేజర్‌న్యూస్: ఐదేళ్ళు జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలను జలగల్లా పీక్కుతిన్నారని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. శుక్రవారం మర్రిపూడి పర్యటనలో భాగంగా మంత్రి స్వామి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజల సమస్యలు ఎక్కువయ్యాయన్నారు. సుమారు నాలుగు గంటలుగా నిలబడి వారిచ్చే సమస్య అర్జీలను స్వీకరిస్తున్నామన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీ హయాంలో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. జగన్మోహన్ రెడ్డిలాగా నీచపు రాజకీయాలు మాకు చేతకాదని హితవు పలికారు. మా నాయకుడు మాకు సంస్కారం నేర్పేడ్డారన్నారు. మీ పార్టీలో వాళ్లు గొంతు వేసుకొని మాట్లాడడం తప్ప ప్రజల సమస్యలు తీర్చడంలో వేస్ట్ అన్నారు. పొదిలి మర్రిపూడి రహదారి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జలగలు తప్ప మనుషులు ఎవరు ఉన్నారని ప్రశ్నించారు. సామాన్య పౌరుడిని పీడించడమే జగన్ ఎజెండాగా గత ఐదేళ్ల పాలన సాగిందని మంత్రి స్వామి ఆరోపించారు.

# వలస పక్షిని తరిమికొట్టారు!!

- నాటి ప్రభుత్వంలో కార్యకర్తలపై తప్పుడు కేసులతో పబ్బం
- ఇప్పుడు శాంతిభద్రతల గురించి మాట్లాడటం విడ్డూరం
- ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉంటా
- నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- మంత్రి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయస్వామి



మర్రిపూడి, మేజర్‌న్యూస్: కొండపి నియోజకవర్గానికి వలస పక్షిగా వచ్చిన నిన్ను నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారని, అందుకు 24 వేల పైచిలుకు ఓట్లతో నన్ను ప్రజలు గెలిపించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ విభిన్న ప్రతిభావంతులు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వాలంటీర్ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్రిపూడిలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు మండల పార్టీ



అధ్యక్షులు శ్రీరెడ్డి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి ప్రసంగిస్తూ మీ ప్రభుత్వం హయాంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును మార్చి మీ నాయకుడు పేరు పెట్టుకున్నప్పుడు నోరు విప్పని నీవు అసెంబ్లీ సాక్షిగా తెలుగుదేశం పార్టీ దళిత ఎమ్మెల్యేలపై దాడి చేసినప్పుడు మాట్లాడని, నీవు ఈరోజు మాట్లాడడం హాస్యపదంగా ఉందని దుయ్యబట్టారు. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిన మీరు శాంతిభద్రతల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. శాంతి భద్రతలకు నిలయం తెలుగుదేశం పార్టీ అని అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా

మిగతా 3లో

## యథేచ్ఛగా అగ్రిగోల్డ్ జామాయిల్ చెట్లు నరికివేత



పట్టపగలే చెక్‌పోస్టులు దాటిస్తున్న వైనం

చోద్యం చూస్తున్న అధికారులు

పామూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి పచ్చదనం అందాలతో విరజిల్లేందుకు అగ్రిగోల్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామాజిక అడవులను పామూరు మండలంలో కూకటివేలతో పెకిలి వేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో అగ్రిగోల్డ్ ప్రైవేట్ సంస్థ గతంలో కారుచౌకగా

మిగతా 3లో

## బాధ్యతతో విధులను నిర్వర్తించాలి

జబాబుదారీతనంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో, నిజాయితీతో, బాధ్యతతో విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులతో సమావేశమై వివిధ శాఖల అధికారులను పరిచయం చేసుకుంటూ, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలుచేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు

మిగతా 3లో

## ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలి

సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను సకాలంలో అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించారు. స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద శుక్రవారం కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన రైతులకు 50 శాతం సబ్సిడీతో పచ్చి రొట్ట విత్తనాలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సీజన్లో ఏ పంట



వేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందో, ఆధునిక పద్ధతులతో

మిగతా 3లో

## మంచినీటి సమస్యతో రోడ్డెక్కిన మహిళలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలో గత వారం రోజుల నుండి మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నందున పట్టణంలోని మహిళలు శుక్రవారం స్థానిక నటరాజ్ సెంటర్‌లో ధర్నాకు దిగారు. ధర్నా చేయటంతో స్థానిక నటరాజు కూడలి నందు భారీగా వాహనాలు ఆగి ట్రాఫిక్ స్తంభించింది. దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు ధర్నా స్థలానికి వచ్చి ఆందోళనకారులతో మాట్లాడి వెంటనే మంచినీటి సమస్య లేకుండా ట్యాంకర్లు ఏర్పాటు చేసి సరఫరా చేయటం జరుగుతుందని కనుక ధర్నాలు విరమించి సహకరించాలని కోరడం జరిగింది. అయితే గత వారం రోజుల నుంచి మంచినీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ఏ ఒక్కరూ స్పందించకపోవడంతో సమస్య తీవ్రంగా ఉందని మా మొర ఆలకించలేదని ఆందోళనకారులు తెలిపారు. ఇటీవల ట్యాంకర్ల ద్వారా రవాణా చేస్తున్న గుత్తేదారులు ట్యాంకర్లను ఆపడం, కొత్త గుత్తేదారులు ముందుకు వచ్చి ట్యాంకర్లు పెట్టకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని వెంటనే సమస్యను పరిష్కరించి మంచినీరు అందిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. దీంతో ఆందోళనకారులు ధర్నాలు విరమించారు. ఈ కార్యక్రమంలో దోర్నాలలోని గణేష్ నగర్, ఇందిరా నగర్, పలు వార్డుల నుండి మహిళలు భారీగా ఖాళీ బిందెలతో పాల్గొనడం జరిగింది.

## ఈవీఎం గోదాము, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించిన ఇంచార్జ్ కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్:ఈవీఎం గోడౌన్ భద్రతను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పరిశీలించారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలోని ఈవీఎం గోడౌన్ ను ఆయన పరిశీలించారు. ఈవీఎం యంత్రాలను భద్రపరిచిన గోదాము, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. గోదాముకు వేసిన తాళాలు, సీల్‌లు, సంబంధిత దస్త్రాలను తనిఖీ చేశారు. ఈవీఎం గోదాముకు నిరంతర భద్రత ఉండాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఈవీఎం గోదాము ఇంచార్జ్ ఎం వి సుధాకర్ బాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు ఉన్నారు.

## నూతన కళా వేదిక ఏర్పాటు ప్రారంభోత్సవం




బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామవాసి ప్రముఖ సినీ నిర్మాత పువ్వాడ ఏకాంబరేశ్వరరావు జమ్ములపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కళా వేదికను తన సొంత ఖర్చులతో రూ.2,20,000లతో నిర్మించారు.శుక్రవారం ఆయన చేతుల మీదగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆయన యొక్క దాతృత్వాన్ని, సినీ రంగ జీవితం గురించి గొప్పగా కొనియాడారు. వాళ్ల దంపతులను(పువ్వాడ ఏకంబరీశ్వరరావు అమరేశ్వరి) స్కూల్ యాజమాన్యం,గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇనగంటి హేమలత రాణి, ఇనగంటి అంకినీడు ప్రసాద్, పంగులూరి శ్రీనివాసరావు, చెన్నుపాటి కిషోర్ బాబు, యార్లగడ్డ హరిబాబు, రామినేని శ్రీనివాసరావు, పువ్వాడ దుర్గ ప్రసాద్, పువ్వాడ బసంత్ కుమార్, కొమ్మినేని శ్రీనివాసరావు, వంకాయల హరిబాబు,ప్రధానోపాధ్యాయులు వి.వి కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘము వెదుళ్లపల్లి, బేతపూడి సభ్యులు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పుస్తకాలు పూల మొక్క బహూకరించారు. కలిసిన వారిలో అధ్యక్షులు చంద్రపాటి. రాంబాబు, కర్యదర్శి బైసాని అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అంకమ్మతల్లి గుడిలో ప్రత్యేక పూజలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శీలంవారిపాలెం అంకమ్మతల్లి గుడిలో విశ్వహిందూ పరిషత్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో లలిత సహస్రనామం, గోమాత చాలీసా, అష్టలక్ష్మి స్తోత్రం చదవడం జరిగింది. వచ్చిన భక్తులకు విశ్వహిందూ పరిషత్ సంస్థ గురించి వివరించడం జరిగింది.



# నిర్దిష్ట గడువులో కేసు పురోగతికి ప్రశంసాపత్రాలు



బాపట్ల మేజర్‌న్యూస్: ఇటీవల చీరాల రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన యువతి అత్యాచారం హత్య కేసు పురోగతికి ఏటువంటి ఆధారాలు లేకపోవడంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కేసును సవాలుగా తీసుకొని అడిషనల్ ఎస్పీ, చీరాల, బాపట్ల డిఎస్పీల పర్యవేక్షణలో 10 మంది సిఐల ఆధ్వర్యంలో 10ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 36 గం.ల లోపు కేసును ఛేదించి, నేరానికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన విషయం విధితమే. ఆ కేసును త్వరితగతిన చేదించచడంలో విశేషకృషి చేసిన 21మంది పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ జూన్ 28న శుక్రవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసు దర్యాప్తులో ఎటువంటి క్లూస్ లేనప్పటికీ, సవాలుగా తీసుకొని ప్రతి ఒక్కరు విశేషంగా కృషిచేసి ఎవరికి అప్పగించిన బాధ్యతను వారు సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. అందువలనే నేరం జరిగిన 36 గంటలలోపే కేసును ఛేదించ గలిగామన్నారు. ఇదే స్ఫూర్తితో కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్షాదారాలను, నిపుణుల నివేదికను త్వరితగతిన పొంది ఒకదానికొకటి క్రోడీకరించుకుని సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిపై అభియోగ పత్రం దాఖలు చెయ్యాలని సూచించారు. న్యాయస్థానంలో కేసు విచారణ వేగవంతంగా జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు కేసు విచారణను పర్యవేక్షిస్తూ ఉండాలని పోలీస్ అధికారులకు తెలిపారు. నేరానికి పాల్పడిన ముద్దాయిలకు న్యాయస్థానంలో కఠినమైన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. చీరాల డీఎస్పీ బి.ప్రసాద్, బాపట్ల డీఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, డీఎస్బీ సీఐ వి.మల్లికార్జునరావు, చీరాల 2టౌన్ సీఐ జి.సోమశేఖర్, చీరాల రూరల్ సర్కిల్ సీఐ ఎన్.సత్యనారాయణ, సంతమాగులూరు సీఐ కె.నరసింహారావు, బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ హజరత్ బాబు, బాపట్ల రూరల్ సీఐ వై.శ్రీహరి, చీరాల 1 టౌన్ ఏఎస్ఐ పి.సుబ్బారావు, చీరాల 1 టౌన్ హెడ్ కానిస్టేబుల్ యు.లక్ష్మీ నారాయణ, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్లు ఏస్. శివ ప్రసాదరావు, ఏమ్.శ్రీనివాసరావు, సిహెచ్. నాగరాజు, చీరాల 1 టౌన్ పిసి పి.కృష్ణ, చీరాల %××% టౌన్ పిసి ఎం.శ్రీనివాస్, చీరాల రూరల్ పిసి డి.కృపారావు, చీరాల రూరల్ పిసి ఎన్.వెంకటేశ్వర్లు, కురిచేడు పిఎస్ పిసి బి.విజయ్ కుమార్, చీరాల 1 టౌన్ పిసి కె.సుబ్బారావు, చీరాల 1 టౌన్ హెచ్‌జిలు ఎస్‌కె.అబ్దుల్ రౌఫ్, కె.పరమేశ్వరరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## మలేరియా పని పట్టండి: రాంబాబు, షకీల్



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్:బాపట్ల మండలం వేదుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సువర్ణపురం సచివాలయము పరిధిలోగల ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల వసతి గృహము యందు మలేరియా వ్యతిరేక మాసోస్తవము, దోమల నివారణ చర్యలు లో భాగముగా వసతి గృహములోని అన్ని గదులలో మాలాథియాన్ అనే కీటక నాసినకారి ( ఇన్సెక్టిసైడ్స్) పౌడర్ ను 1:5 నిష్పత్తిలో నీటితో కలిపి స్ట్రేరపు పంపు ద్వారా ఇండోర్- రెసిడ్యువల్- స్ప్రేయింగ్ (ఐ ఆర్ ఎస్ ) ను బాపట్ల జిల్లా మలేరియా అధికారి కార్యాలయం నుండి సబ్-యూనిట్ అధికారులు మహమ్మద్ యూసఫ్ షకీల్, బాపట్ల పట్టణ హెల్త్ సూపర్వైజర్ జూగుంట రాంబాబు నిర్వహించారు. తదనంతరం మలేరియా వ్యాధి నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. అదేవిధముగా వసతి గృహములోని వంటశాలను పరిశీలించారు. త్రాగునీరు, ఆహార పదార్థాలపై ఈగల వాడకుండా అంటు సోక కుండాపాత్రలపై మూతలు ఉంచాలని, డయోరియా, అతి సారి వ్యాధి, వాంతులు, విరోచనాలు, పచ్చకామెర్లు టైఫాయిడ్ ,వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకొండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రచారంచేశారు. వసతి గృహం యందు ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత ఆరోగ్య కార్యకర్త లేదా ఆశ కార్యకర్త తెలియపరచి రక్త పరీక్షలు చేయించుకొని ఉచితంగా వైద్య సేవలు పొందవలసినదిగా హాస్టల్ ప్రిన్సిపల్, వార్డెన్ ,స్టాఫ్ నర్స్ ,వారికి సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపల్, వార్డెన్ వారి సిబ్బంది, ఆరోగ్యవిస్తీర్ణ అధికారి డి. ప్రసాద్ మరియు స్థానిక ఆరోగ్య కార్యకర్త లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ క్యాంపస్ రిక్రూప్మెంట్ డ్రైవ్




బాపట్ల మేజర్‌న్యూస్: టి.ఆర్.సి ప్రభుత్వ ఐ.టి.ఐ, గూడవల్లి నందు ది.28-6-2024న జరిగిన కెంపస్ డ్రైవ్ నందు జిల్లా ఉపాది అధికారి హరికాసౌగంధి, జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ యన్. సుధాకర్ బాబు,యన్సల్ టెక్స్టైల్స్ - కుంచాల వారిపాలెం, అమర్ రాజా బ్యాటరీ - తిరుపతి, డిక్సన్-తిరువతి, బోండాడ- హైదరాబాద్, జోసిల్- గుంటూరు, ఐటిసి చీరాల, శ్రీ చక్రాపాలీప్లాస్ట్- హైదరాబాద్ వారు వివిధ కంపెనీలు హాజరు. యస్వి ఐటిఐ- కూచిపూడి, యస్విఆర్యన్ ఐటిఐ కొల్లూరు, శారదా ఐటిఐ రేపల్లె, ఆర్వి ఐటిఐ - రేపల్లే, డియన్ రాజు ఐటిఐ- ఖాజీపాలెం, యపిం ఐటిఐ - బాపట్ల, సాల్వేషన్‌ఆర్మీ ఐటిఐ- బాపట్ల, నరేంద్ర ఐటిఐ - చీరాల, టిఆర్సి ప్రభుత్వ ఐటిఐ, గూడవల్లిలో ట్రైనింగ్ పొందుచూ ఈసంవత్సరం శిక్షణ పూర్తి చేసుకొనే విద్యార్థులు మొత్తం 240మంది పాల్గొన్నారు.వారిలో 191విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని ప్రిన్సిపాల్ ఆర్.శ్యాంప్రసాద్ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి



బాపట్ల మేజర్‌న్యూస్: ప్రమాద నివారణలో భాగంగా బాపట్ల కర్లపాలెం రోడ్డులో నందిరాజు తోట వద్ద బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ ఆదేశానుసారం బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి, కిషోర్ బాబు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డుమీద డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా 18 సంవత్సరాల లోపు మైనర్ పిల్లలు నడుపుతున్న వాహనాలను పరిమితి మించి ముగ్గురు ఆపై ఉన్న వాహనాలను ఆపి వారికి అవగాహన కల్పించి ఆ వాహనాలకు అపరాధ రుసుము విధించడం జరిగింది. అంతే కాకుండా రాంగ్ డ్రైవింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిని ఆపి వారి వాహన పత్రాలు పరిశీలించి సరైనపత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు.ఈ సందర్భంగా బాపట్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి వాహన చోదకుల ప్రమాద నివారణ కోసం తీసుకోవలసిన ట్రాఫిక్ రూల్స్ గురించి, వాహన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది అంతేకాకుండా ప్రతి ఒక్కరు తమ వాహనాలలో సరైన పత్రాలు ఉంచుకోవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు బాపట్ల జిల్లా రేషన్ డీలర్ల నూతన కార్యవర్గ ఎన్నిక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రేషన్ డీలర్ల అధ్యక్షులు డివీ లీల మాధవరావు సమక్షంలో బాపట్ల జిల్లా రేషన్ డీలర్ల నూతన కార్యవర్గ ఎన్నిక బాపట్ల పట్టణం కాపు కళ్యాణ మండపంలో నిర్వహించనున్నారని తెలిపారు బాపట్ల రేషన్ డీలర్ అధ్యక్షులు కటికల రమేష్. ఈ సందర్భంగా కటికల రమేష్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు కాపు కళ్యాణ మండపం నందు జిల్లా రేషన్ డీలర్ల నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందని ఈ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల శాసనసభ సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ, బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల జిల్లా రేషన్‌డీలర్ల సభ్యులు అందరూ పాల్గొంటారని తెలిపారు.




## డా. బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కొండపి మండల కేంద్రంలోని డా. బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహంలో పారిశుద్ధ్య ఏర్పాట్లు, పిల్లలకు వసతి మరియు భోజన సదుపాయాలను పరిశీలించారు. వసతి గృహంలో ఉన్న పిల్లలతో మంత్రి డా. శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖాముఖి మాట్లాడుతూ, వసతి గృహంలో అమలు చేస్తున్న భోజన సదుపాయాలు, వసతి ఏర్పాట్లు సక్రమంగా అందుతున్నాయా లేదా విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చారు, ఎంతమంది వసతి గృహంలో ఉంటున్నారు. తదితర విషయాలను మంత్రి వసతి గృహం అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో వసతి ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూను అమలుచేయాలని మంత్రి, అధికారులను ఆదేశించారు.

## పిజీ సెట్‌లో రాష్ట్ర రెండవ ర్యాంకు సాధించిన బ్లెస్సీ జాయ్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పుల్లా బ్లెస్సీ జాయ్ పిజీ సెట్‌లో రాష్ట్ర రెండవ ర్యాంకు సాధించింది. బ్లెస్సీజాయ్ తల్లి ఆర్. సుచరిత చిన్నగంజాం మండలం బాపట్ల జిల్లా పెద్దగంజాం ప్రాదమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. తండ్రి పి.ముత్యాలయ్య ప్రయివేట్ కళాశాలలో అద్యాపకులు పని చేస్తున్నారు. వారు బ్లెసిజాయ్‌కు ఎంతో ప్రోత్సహం ఇచ్చారు. దాంతో బ్లెస్సీ జాయ్ కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో బిఏబిఇడి పూర్తి చేసింది తదుపరి ఉన్నత చదువులు చదవడానికి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నిర్వహించిన పిజీ సెట్‌కు సంబంధించి ఇంగ్లీష్‌లో పరీక్ష వ్రాసి 89 మార్కులు సాదించి రాష్ట్ర రెండవ ర్యాంకు సాదించింది. ఇంతటి ఉత్తమ పలితాలు సాధించడానికీ తల్లి దండ్రులు స్పూర్తిగా తీసుకోవడంతో పాటు ప్రతి నిత్యం వారి ప్రోత్సహం కల్పించడంతో ఇంతటి విజయం సాదించానని బ్లెస్సీ జాయ్ తెలిపారు. రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడం పట్ల బ్లెస్సీ జాయ్ తల్లిదండ్రులు గ్రామస్తులతో పాటు, సిపియం మండల కార్యదర్శి టి. శ్రీకాంత్, కాకాని సుబ్బారావు, యు. వెంకటేశ్వర్లు, తదితరులు అభినందనలు తెలిపారు.

## నుజ్జు నుజ్జు అయిన కాలుకు నాలుగు సర్జరీలు

### కాలు తీసివేయకుండా కాపాడిన యశోద హాస్పిటల్ వైద్య బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఘోరరోడ్డు ప్రమాదంలో పూర్తిగా కాలు నుజ్జు నుజ్జు అయిన కాలును తీసి వేయకుండా ప్రతిష్టాత్మకంగా నాలుగు సర్జరీలు చేసి హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ వైద్య బృందం ప్రతిభను చాటింది. శుక్రవారం ఒంగోలులోని ఏ గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సర్జరీలకు సంబంధించిన పూర్తి వివరాలను యశోద హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు వివరించారు. ఇలాంటి చాలా అరుదైన కేసులను ఛాలెంజ్‌గా తీసుకొని మేము చేసిన ప్రయత్నానికి ఈరోజు ఆ వ్యక్తి నడవటం తమ విజయానికి గర్వంగా ఉందన్నారు. ఒంగోలుకు చెందిన కొంగలేటి వెస్లీకి దొనకొండ దగ్గర యాక్సిడెంట్‌కు గురయ్యారు. కాలు నుజ్జు నుజ్జు అయింది. ఆ వ్యక్తి గుంటూరులోని ఒక ప్రముఖ వైద్యశాలకు వెళ్లడంతో కాలు తీసివేయాలని చెప్పినట్లుగా తెలిసింది. అతనికి కాలు తీసివేయడానికి ఇష్టపడక ఆధునిక వైద్యం కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రి సోమాజిగూడ బ్రాంచికి చేరుకొని సంప్రదించారు. అది కరోనా సమయం అవడం వలన వైద్యం అందుతుందో లేదో అని భయపడుతూ యుశోద ఆసుపత్రి చేరుకున్నాడు. అయితే ఆ రాత్రిపూట ఆ వ్యక్తిని పరిశీలించిన వైద్యులు  డా. శశికాంత్ మద్దు, డాక్టర్ సునీల్ దాచేపల్లి, ఇద్దరూ ఆ వ్యక్తిని మైక్రో సర్జరీ చేసి ఆధునిక వైద్య పరికరాలతో కాలు తీసేయకుండా కాపాడారు. ప్రస్తుతం ఆ వ్యక్తి  పూర్తిగా కోలుకొని ఇంటికి తిరిగి వచ్చారు నుజ్జునుజ్జయిన కాలును తీసివేయకుండా ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి స్వయంగా ఆ కాలుకు సంబంధించి మొత్తం నాలుగు సర్జరీలు నిర్వహించి విజయవంతంగా అతనికి కాలుపోకుండా అందరిలాగ నడిచే విధంగా వాళ్ళ కృషి చేశారు. యశోద హాస్పిటల్ వైద్యులు ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక వైద్యం అందించి మరింత మందికి భరోసాగా నిలిచారు.

## యథేచ్ఛగా అగ్రిగోల్డ్ జామాయిల్ చెట్లు నరికివేత

**మొదటి పేజీ తరువాయి** మెట్ట భూములను కొనుగోలు చేసి ఆ భూములలో పచ్చదనంతో పాటు జామాయిల్ మొక్కలను పెంచి తద్వారా వచ్చే లాభాలతో ఆ సంస్థలో పొదుపు పెట్టిన వారికి లాభాలు ఇవ్వాలని నిర్ణయించి ఈ కార్యక్రమానికి నాంది పలికారు. అగ్రిగోల్డ్ జామాయిల్ తోటలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఆ మొక్కలు బాగా పెరగడంతో వాటిపై అక్రమార్కుల కన్ను పడింది. మండలంలోని కంబాలదిన్నె, గుమ్మలంపాడు, పడమర కట్టకిందపల్లి, రాజుపాలెం తదితర గ్రామాలలో అగ్రిగోల్డ్ భూముల్లో ఉన్న జామాయిల్ చెట్లను రాత్రికి రాత్రి గొడ్డలి పెట్టి నరికేస్తున్నారు. అర్ధరాత్రి నరికిన అగ్రిగోల్డ్ జామాయిల్ కర్రలను పట్టపగలే వాహనాలలో తరలిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి నుంచి చెక్ పోస్ట్ మీదుగా దాటి వెళుతున్న అధికారులు పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలంలోని అగ్రిగోల్డ్ భూములలో నుంచి ప్రతిరోజు సుమారు పది వాహనాలు దాకా అక్రమంగా తరలి వెళుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమంగా జామాయిల్ చెట్లను నరికి తరలిస్తున్నారన్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ తమకేమి సంబంధం లేదు అన్నట్లుగా పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అగ్రిగోల్డ్ చెట్ల నరికివేతను నిలుపుకుదల చేసి అక్రమంగా తరలించకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌కు ఎడిటర్స్, జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన ఏ. తమీమ్ అన్సారియాకి ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షులు పల్లపు శేషు కుమార్, రాష్ట్ర నాయకులు మేకపాటి మాలాద్రి, ఆంధ్ర కలం ఎడిటర్ ఈర్ల శ్రీనివాసరావు, ఉదయ అక్షరం ఎడిటర్ సుబ్బారావు, న్యూస్ టైం రిపోర్టర్ సాయి, నేటి ఆయుధం రిపోర్టర్ కాలేశావళి, సుమన్ టీవీ ఒంగోలు యాంకర్ శైలజా, విఎస్ఎన్ రిపోర్టర్ రాఘవ, ఫోటోగ్రాఫర్ బాబీ, ఫోటోగ్రాఫర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్రంగా ఎదగడం అభినందనీయమం

### ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు



కర్లపాలెం, మేజర్‌న్యూస్:స్వతంత్రంగా ఎదగడం అభినందనీయమని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. కర్లపాలెం ఉర్దూ స్కూల్ సమీపంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన యాక్షన్ టవర్స్‌ను శుక్రవారం  శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మరాజు కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ వలి బ్రదర్సను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వలి ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష ,సయ్యద్ రఫి ,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వై.భూపతిరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి, ఎంపీడీఓ నేతాజీ, నక్కల వెంకటస్వామి, ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు, కరిముల్లా ఖాన్, మంతెన వెంకట రామరాజు తదితరులు పాల్గొన్నారు

## మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కట్ట. ప్రేమ్ చంద్ ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధులు గురించి వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, ఆరోగ్య కార్యకర్తలకు బాపట్ల ఏరియా హాస్పిటల్ లోని మీటింగ్ హాలు నందు శిక్షణ ఇచ్చారు. వ్యాధులు ప్రభల కుండ ప్రజలలో అవగాహన మీటింగులు ,సదస్సులు, నిర్వహించి ప్రజలలో వ్యాధులు పట్ల విస్తృత స్థాయిలో ప్రచారం జరిపి వారికి తెలియపరచి, చైతన్య వంతులను చేసి మంచి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకునే విధంగా ప్రజలకు తెలియపరచవలసి నదిగా ఆరోగ్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో బాపట్ల సబ్ యూనిట్ అధికార్లు మహమ్మద్ యూసఫ్ షకీల్, ఖదీర్ , బాపట్ల పట్టణ హెల్త్ సూపర్వైజర్ జూగుంట రాంబాబు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## వలస పక్షిని తరిమికొట్టారు!!



**మొదటి పేజీ తరువాయి** ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా కార్యకర్తలు నాయకులు ఎప్పుడు ఫోన్ చేసినా నేను అందుబాటులోకి వస్తానని మీ అందరూ ఆశీస్సులతో ఈరోజు నేను రాష్ట్ర మంత్రిని అయ్యానని, మీ అందరికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు అంటూ తెలియజేశారు. ఏదైనా సందర్భంలో నేను అందుబాటులో లేకపోయినా మన యువ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ నాయకులు దామచర్ల సత్య, దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు కుమారుడు దామచర్ల పూర్ణచంద్రరావు మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రేగుల వీరనారాయణ, లక్ష్మీ నరసింహస్వామి ఆశ్రమం ఇన్‌ఛార్జి సారెడ్డి పుల్లారెడ్డి లు ఘాట్ రోడ్డు విషయమై వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ ఎన్నికల సమయంలో మర్రిపూడి కొండపై వెలసిన శ్రీ పృదులగిరి లక్ష్మీనరసింహస్వామి ఘాట్ రోడ్డు అభివృద్ధి విషయంలో  నేను సత్య, పూర్వచంద్రరావు హామీ ఇచ్చామని త్వరలోనే నెరవేరుస్తామన్నారు. మర్రిపూడి మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. సభ అనంతరం మండల నాయకులు మంత్రి స్వామిని సన్మానించారు. అనంతరం మండల స్థాయి అధికారులు అందరూ ఒక్కొక్కరుగా మంత్రికి బొకేలు అందజేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్ళూరి నరసింహారావు, సారెడ్డి యోగిరెడ్డి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి  మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు  గురిజాల నాగయ్య,జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫారం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ,తెలుగుదేశం పార్టీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు  తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో విధులను నిర్వర్తించాలి



**మొదటి పేజీ తరువాయి** కచ్చితంగా అమలు చేస్తూ వాటినీ అర్హులైన ప్రతి లబ్దిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే ఆర్జీలను సంబందిత శాఖల అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని జవాబుదారీ తనంతో అర్జీదారులకు సంతృప్తికరమైన పరష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతికూల వార్తల నేపథ్యంలో ఆయా అంశాలపై విశ్లేషణ చేసుకుని వాటి పరిష్కార మార్గాలు, సమస్య మూలలు తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా రెవెన్యు అధికారి విశ్వేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలి

**మొదటి పేజీ తరువాయి** వ్యవసాయం ఏ విధంగా చేయవచ్చు ప్రత్యేకంగా సదస్సును ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు కారణంగా ప్రతి ఏటా పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ప్రతి రైతు చేత పంటల భీమా చేయించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సచివాలయాల్లో పనిచేసే వ్యవసాయ శాఖ గ్రామ సహాయకులు వ్యవసాయ శాఖ అధికారుల పరిధిలోకి తీసుకొని గ్రామాల్లో రైతులతో మమేకమై పనిచేసే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా కార్యాలయాలకు వచ్చే రైతులను అధికారులు గౌరవించాలని, అంతగా అవగాహన లేని వారి పట్ల అమర్యాదగా ఎవరు ప్రవర్తించవద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడిఏ ఈవి రమణ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి స్వామికి అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు

పొదిలి మేజర్ న్యూస్ : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని మండల కేంద్ర మైన మర్రిపూడిలో శుక్రవారం పొదిలి మండల టిడిపి నాయకులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పూలమాలలు శాలవాలతో మంత్రి స్వామిని నాయకులు ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో మాజీ జడ్పిటి సభ్యులు కాటూరి పెద్దబాబు. మాజీ మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు. జిల్లా టిడిపి కార్యదర్శి వై వెంకటేశ్వర్ రెడ్డి, కల్లూరు సోమయ్య, టీడీపీ యువ నాయకులు తలమల్ల వెంకట్రావు నిడమనూరి వెంకటేశ్వర్లు బలరాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హెూంశాఖా మంత్రిని కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి



పొదిలి, మేజర్ న్యూస్: సెక్రటేరియట్లో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను మర్యాద పూర్వకంగా కలిసారు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనితకు పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు భాస్కర్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడాలని హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనితను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ కోరారు.

## మంత్రి డోలను కలిసిన బలరాం



పొదిలి, మేజర్ న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాఆంజనేయ స్వామిని మండల కేంద్రమైన మరిపూడి లో శుక్రవారం పొదిలి టిడిపి యువ నాయకులు నిడమనూరి వెంకటేశ్వర్లు (బలరాం) శాలువా కప్పి పూల మాలలు వేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## నూతన కలెక్టర్‌ను కలిసిన ఎన్‌జీవో సంఘం నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాకి కలెక్టరుగా పదవి బాధ్యతలు స్వీకరించిన తమీమ్ అన్సారియాని ఏపీ ఎన్జీజివో సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ శరత్ బాబు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జిల్లాలో ఉద్యోగుల సమస్యల కోసం తరచుగా కలెక్టర్‌ని కలవడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ని అభినందించిన వారిలో ఏపీ ఎన్జీజివో సంఘ సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు కిషోర్, ప్రసన్న, విజయ్, మహిళా రాష్ట్ర కన్వీనర్ మాధవి, జిల్లా కన్వీనర్ కోటేశ్వరమ్మ, సునీల్, పట్టణ సంఘ అధ్యక్షులు మంజేష్, ప్రధాని కార్యదర్శి షరీఫ్, అందరూ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బింగినపల్లి చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బింగినపల్లి సాగునీటి చెరువు తూములు పూర్తిగా దెబ్బతిని నీటిని నిల్వ చేసుకునేందుకు గ్రామ రైతులు గత మూడు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై బింగినపల్లి రైతులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వృద్ధులు వికలాంగులు, సచివాలయ, వాలంటరీ వ్యవస్థల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన చెరువును పరిశీలించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇరిగేషన్ ఏఈ మధుబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, బింగినపల్లి గ్రామ రైతులతో కలిసి చెరువు తూములను పరిశీలించారు. తూముకు అడుగు బాగానే ఉండే చెక్కలు పూర్తిగా దెబ్బ తిన్నాయని వాటిని తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని వారు రైతులకు తెలిపారు. బింగినపల్లి సాగునీటి చెరువులోకి వివిధ రొయ్యల పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ నీరు, చెరువుకు పై భాగానే ఉన్న రొయ్యలు సాగు చేసే చెరువుల నుండి ఉప్పునీరు చేరడం వలన పంటలను పండించుకోవడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, వ్యర్థనీరు చెరువులోకి చేరకుండా నిలుపుదల చేయాలని రైతులు ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. ఈ విషయాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఏఈ మధుబాబు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగినపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నిబోయిన మాలకొండయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, గ్రామ రైతులు నూక సాని వెంకటేశ్వర్లు, మాదాల రాంబాబు, దాసూరి రామ్మూర్తి, నూకసాని శివకోటయ్య, అల్లడి ఏడుకొండలు, నూకసాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ముత్తుములకు మహిళా ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. కోర్కెలు కార్మికులకు అందరికీ కనీస వేతనం 26 వేల రూపాయల అమలు చేయాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, అంగన్వాడి, ఆశ, మెప్మా ఆర్పీలు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు స్కూల్ శానిటైజర్ వర్కర్స్ వివోఏ వీఆర్ఏ మున్సిపల్ ముఠా తదితర కార్మికులకు గత ప్రభుత్వం జులై నెలలో వేతనాలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీని అమలు చేయాలని, గిద్దలూరు నియోజకవర్గం లోని 6 మండలాలలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు గత 24 నెలల నుంచి 25, 26 నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నవి పరిష్కరించాలని, భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించాలని, ప్రభుత్వ విధివిధానాల ప్రకారం పనిచేస్తున్న స్కీం వర్కులను తొలగించరాదు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షునికి నేతల అభినందనలు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక ఎమెల్యే పల్లా శ్రీనివాస యాదవ్ టిడిపి నేతలు అభినందనలు తెలిపారు. పల్లా శ్రీనివాస్‌కు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, గడ్డం బాలయ్య, సంగా తిరుపతి రావు, కమతం నాగిరెడ్డి, గాలిబ్ అభినందనలు తెలిపారు. మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులుని కలసి అభినందనలు తెలిపారు. మరెన్నో ఉన్నత పదవులు స్వికరించాలని కోరారు. అనంతరం పల్లా శ్రీనివాస్ యాదవ్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన సెయింట్ ఆన్స్ కాలేజీ విద్యార్థి



వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ నందు ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సయ్యద్ ఖాజావలి అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశం నుండి ఈ పోటీలకు ముగ్గురిని ఎంపిక చేయగా వారిలో మా కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్ తెలిపారు. ఇటీవల పంజాబ్ రాష్ట్రంలోని పటియాలలో జరిగిన జరిగిన జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ విభాగాలలో రెండు బంగారు, రెండు వెండి మెడల్స్ సాధించినందుకు సయ్యద్ అభినందిస్తూ, ఆగస్టు 21 తేదీన యూరప్ ఖండంలోని మల్టా దేశంలో జరుగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సయ్యద్ ఖాజావలి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్‌లో సయ్యద్ ఖాజావలిని భారతదేశం గర్వించేలా పథకాన్ని సాధిస్తాడని అభిలాషీస్తూ ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఆర్.ఇమ్మానుయేల్, డాక్టర్ సి.సుబ్బారావు(డైరెక్టర్, అక్రిడిటేషన్) కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు సయ్యద్ ఖాజావలిని అభినందించారు.



## కలెక్టరేట్ నుండి ప్రశంసలు పొందిన పేస్ విద్యార్థులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ఓటర్ అవగాహన కార్యక్రమాలను ప్రకాశం కలెక్టరేట్ స్వీప్ విభాగం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఓటర్ అవగాహన అంశంగా 'రీల్స్' కాంపిటేషన్ నిర్వహించారు. ఈ రీల్స్‌లో 'ఓటుకు నోటు' అనే అంశంపై పేస్ కళాశాల విద్యార్థులు స్కిట్‌ను రూపొందించారు. ఓటుకు డబ్బులు తీసుకోకుండా భవిష్యత్ తరాల అభివృద్ధి అడ్డుకోవద్దని సందేశమిచ్చారు. మాజీ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేస్ విద్యార్థులకు తృతీయ బహుమతిగా రూ.2వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ డా.ఆర్.వీరాంజనేయులు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మంత్రిని కలిసిన జర్నలిస్టులు

మర్రిపూడి, మేజర్ న్యూస్ : కొండేపి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామిని జర్నలిస్టులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జర్నలిస్టు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామిని జర్నలిస్టులు కోరారు ఆయన సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్ట్ కి న్యాయం చేస్తానని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు ముల్లా హాసన్ వలి (బడే), పింగళి భానుచందర్, గిద్దలూరు ప్రశాంత్, కొవ్వూరి శ్రీనివాసరావు తదితరులు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు

### 1 నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### - డాక్టర్ గొట్టిపాటి



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు పెన్షన్లు నాలుగు వేలు చేస్తానని ప్రజలకు మాట ఇచ్చాడాని ఆ మాట ప్రకారం పెన్షన్లు రూ.4 వేలుకి పెంచి మాట నిల బెట్టుకున్న నాయకుడు చంద్రబాబు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గతంలో వృధాప్య పెన్షన్ మూడు వేలు ఉండేదాని హామీ ఇచ్చిన నాటి నుండి వెయ్యి రూపాయలు పెంచుతు జులై 1న 7 వేలు రూపాయలు అవ్వ తాతలకు అందచేయనున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఏర్పడ్డ మన ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సచివాలయ ఉద్యోగుల ద్వారా అర్హులైన వారందరికీ జులై ఒకటో తేదీ నుండి పెన్షన్లను అందజేయడం జరుగుతుందని గొట్టిపాటి తెలిపారు. దర్శి నియోజకవర్గ పరిధిలో 30678 వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు దర్శి పట్టణంతోపాటు అన్ని గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలందరూ ఇంటి వద్ద పెన్షన్లు అందుకునే అవకాశం కల్పించారని ఈ అవకాశాన్ని పెన్షన్ లరులు అందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు. 1న జరిగే పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో కూటమినేత గొట్టిపాటి లక్ష్మీతో పాటు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలో టిడిపి నేతలు పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులతో బాధ్యతగా వ్యవహరించాలి



### -ప్రభుత్వానికి, ఆసుపత్రికి చెడ్డ పేరు తీసుకొని రావద్దు

### - ఏరియా వైద్యశాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: ఆసుపత్రికి వచ్చే రోగులను చక్కగా చూసుకోండి వారితో బాధ్యతగా వ్యవహరించండి హాస్పటల్ కు గానీ, ప్రభుత్వానికి గానీ చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించొద్దు. ముఖ్యంగా సమయపాలన పాటించాలని డాక్టర్లు, సిబ్బందికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఏరియా వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. రోగులవద్దకు వెళ్లి వారికి అందుతున్న సౌకర్యాలు, చికిత్స గురించి ఆరా తీశారు. అలాగే ఇన్ పేషెంట్లకు అందిస్తున్న ఆహారం నాణ్యతగా ఉందా, లేదా అని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇంద్రాణి, డాక్టర్లు, ఇతర





సిబ్బందితో సమావేశమయ్యారు. రోగులకు సరిపడా మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రిలోనే ఎక్కువ కాన్పులు జరిగేలా చూడాలని అందుబాటులో ఉన్న అధునాతన పరికరాలు సక్రమంగా ఉపయోగించి రోగులకు సేవ చేయాలన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో తగినంతమంది డాక్టర్లు, సిబ్బంది లేరన్న విషయం తనకు తెలుసని, వైద్య పరికరాల కొరత కూడా ఉందని వీటిపై వెంటనే సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసీతారాముల కళ్యాణ మహెూత్సవంలో ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మహదేవపురం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం స్థానికులు మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు అని విజిలెన్స్, మైన్నింగ్స్ అడిషనల్ డైరెక్టర్ వీరేష్ అన్నారు. మండలంలోని పోలవరం, మారెళ్ల గ్రామాల్లోని గుండ్లకమ్మా, చిలకలేరు నది పరివాహక ప్రదేశాలను శుక్రవారం ఎడి పరిశీలించారు. మండలంలోని గ్రామాల నుండి ఇసుక అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు తోపాటు జరిమానా కూడ విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ సుందర రామయ్య, తహసీల్దార్ మధు బాబు పాల్గొన్నారు.



## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఆరెకొండ హరిప్రసాద్



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పల్లా శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ రజక సాధికారిక సమితి జిల్లా కన్వీనర్ ఆరెకొండ హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, రజక రాష్ట్ర రజక సాధికార సమితి కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బాల వెంకటరమణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, రజక సంఘం బద్వేలు నాయ కులు కృష్ణ, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



## ఆటవిడుపుగా క్రికెట్ ఆడిన డాక్టర్ లలిత్ సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆట విడుపుగా క్రికెట్ ఆడారు. ఈ నెల 30న దర్శి ప్రభుత్వ పాఠశాలలో మెగా ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా హై స్కూల్‌లో ఏర్పాట్లును లలిత్ సాగర్ పరిశీలించారు. హైస్కూల్ గ్రౌండ్‌లో టిడిపి నాయ కులతో కలసి డాక్టర్ లలిత్ సాగర్ క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ దారం సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వాసు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ గిద్దలూరు పట్టణంలో ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ లేక ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియచడానికి ప్లాట్ ఫారం అయిన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించి ప్రెస్ క్లబ్ బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్‌ని ఒంగోలు కలెక్టర్ ఆఫీస్‌లో వారికి వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కలెక్టర్ సుముఖంగా ఉన్నానని సుముఖం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్య దర్శి రాజశేఖర్ పాల్గొనడం జరిగింది.



## సీఐను సన్మానించిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ రామా నాయక్‌ను టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ, ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, క్లస్టర్ ఇంచార్జి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి మండల నాయకులు పువ్వాడి రామారావు, ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్.గౌస్ బాషా, టిడిపి పట్టణ కార్యదర్శి గుత్తి మహేష్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు మండ్లా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవం భక్తులు వైభవంగా నిర్వహించారు. బాబా మందిర కమిటీ నిర్వాహకులు దొడ్డాల వెంకట్రావు, అరుణ దంపతులు, కొణతం శ్రీరాములు ఆధ్వర్యంలో బాబా మందిరం 17వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 600 మంది భక్తులు ఆలయానికి వచ్చి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు సస్పెండ్

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: దొంగతనం కేసులో నిర్లక్ష్యం వహించినందుకు చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు సస్పెండ్ అయ్యారు. ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ నివేదికతో గుంటూరు ఐ.జి.త్రిపాఠి చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అద్దంకిలో జూన్ 5వ తేది జడ్జి ఇంట్లో భారీగా బంగారం, డబ్బు దొంగతనం జరగటం, అదే రోజు అద్దంకిలో నాలుగు గృహాల్లో చోరి జరిగినట్లు, దీంతో పోలీసులు సి.సి.పుటేజీలు పరిశీలించగా దొంగలు




కారును ఉపయోగించినట్లు గుర్తించారు. చీమకుర్తిలో జులై 4వ తేది రాత్రి గాంధీనగర్‌లో ఇరువురు దొంగలను పోలీస్ స్టేషన్‌కు తీసుకొనిరావటం, వారు అలాంటి వారు కాదని వదిలిపెట్టటం జరిగినట్లు, ఆ తర్వాత రోజు అద్దంకి జడ్జి ఇంట్లో జరిగిన భారీ చోరితో దొంగలు ఉపయోగించిన కారును చీమకుర్తిలో వదిలిపెట్టంతో కారును చీమకుర్తి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అద్దంకి పోలీసు వచ్చి కారును స్వాధీనం చేసుకొని, దొంగలను పట్టుకొని విచారించటం జరిగింది. దీంతో బాపట్ల ఎస్పీ చీమకుర్తి సి.ఐ. నిర్లక్ష్యంగా వ్యవహించినందువల్లే అద్దంకిలో భారీగా దొంగతనాలు జరిగాయని ప్రకాశం జిల్లా ఎస్పీ కి తెలియజేసినట్లు, దీంతో జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ విచారించి నివేదిక ఇవ్వటం వల్లే చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు సస్పెండ్ అయినట్లు సమాచరం.



## ఎస్సీ హాస్టల్ వార్డన్ వెంకటరెడ్డిని సన్మానించిన పాఠశాల సిబ్బంది

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ కందుల వెంకటరెడ్డిని, వాచ్మెన్ డి.వెంకటేశ్వర్లు ఎ సాదరంగా వారిని దుశ్శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఏం.సుధాకర్ మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించడానికి ప్రతి ఉపాధ్యాయుని కృషి ఉందన్నారు. అందులో ఎస్సీ హాస్టల్ విద్యార్థులందరూ కూడా నూరు శాతం ఉత్తీర్ణత పొందడానికి హాస్టల్ వార్డెన్ కందుల వెంకట రెడ్డి, వాచ్మెన్ డి.వెంకటేశ్వర్లు కృషి ఎక్కువ ఉందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు వీరి సేవలు, కృషి అవసరమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వారికి పూలమాలలు వేసి, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## గిద్దలూరులో ఆపరేషన్ 'చిరుత' విజయవంతం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవనగరం గ్రామం సమీపంలో ఓ పాడు బడ్డ పేపరు మిల్లు వెనుక ఖాళీ స్థలంలో బుధవారం సాయంకాలం ఓ గోతిలో ఇరుక్కొని పోయిన చిరుతను పశువుల కాపరి గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా వెంటనే అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించగా అక్కడ గోతిలో ఓ చిరుత పులి ఇరుక్కొని పోయినదని చిరుత పులిని బయటకు తీసెందుకు గిద్దలూరు డివిజన్ అటవీశాఖ ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ వై.వి నరసింహారావు ఆధ్వర్యంలో ఆపరేషన్ చిరుతను ప్రారంభించి చిరుతను సురక్షితంగా బయటికి తీసుకుని వచ్చి బోనులో బంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల సమాచారం మేరకు గిద్దలూరు డివిజన్ పరిధిలోని ఆటవీశాఖ అధికారులు 60 మంది బుధవారం నుంచి గురువారం రాత్రి వరకు మొత్తం 24 గంటల పైగా శ్రమించి ఎట్టకేలకు చిరుతపులిని బోనులో బంధించామని ముందుగా గోతి చుట్టుగా వల చుట్టి దానికి ఒక వైపుగా బోను ఉంచి చిరుత బయటకు వచ్చే ఏర్పాట్లు చేశామని బావిలోకి నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపుతు చిరుతను బయటకు వచ్చేలా చేశామని ఎంతసేపటికి చిరుతపులి బయటకు రాకపోవడంతో గురువారం నంద్యాల నుంచి వచ్చిన మూడు జిల్లాల ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ డైరెక్టర్ బి.ఎన్.ఎన్.మూర్తి సూచనలూ సలహాలూ మెరకు బోనులో మేకను ఎరగా చూసి బోనులోకి వచ్చేలా చేశామని ప్రస్తుతం ఆ చిరుత పులి ఆరోగ్యంగా ఉన్నదని అన్నారు. అడవి సమీప ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ అడవుల్లోకి వెళ్ళవలసి వస్తే తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలన్నారు అంతే కాకుండా చిరుత ఎప్పుడైనా మనిషి నించొని ఉన్నప్పుడు దాడి చేయదు కూర్చొని ఉన్నప్పుడు దాడి చేస్తుంది కనుక అడవులలో కూర్చోరాదని ఆయన తెలిపారు వైల్డ్ లైఫ్ రక్షణలో భాగంగా గిద్దలూరు కూడా ఒక టీం ఉందని చాలా సమర్థవంతంగా పనిచేస్తుంది ఆ టీమ్ అని చెప్పారు కానీ పాములు కానీ ఏమైనా కనపడిన ఎడల దయచేసి అటవీ సిబ్బంది సమాచారం ఇస్తే రెస్క్యూటీం వచ్చి వాటిని సురక్షితంగా అడవిలో వదిలిపెడతారని ఆయన తెలియజేశారు. నిన్న జరిగిన సన్నివేశంలో కూడా చిరుతపులి ఊర్లోకి రావడం మానవతప్పమైన అన్నారు. అక్కడ ఉన్న గుంటలో చనిపోయిన జీవాలను వేయడం వలన ఆ వాసనకు ఏదో కలపడం ఉందనుకొని మాత్రమే పులి వచ్చిందని ఆయన తెలిపారు.

## చప్పిడి ప్రియతమ్‌కి డాక్టరేట్



చీరాల, మేజర్ న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధకుడు అయిన మాల భేరి జాతీయ యువజన అధ్యక్షుడు చప్పిడి ప్రియతమ్‌కి డాక్టరేట్ పట్ల దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఎసిసి యూని వర్సిటీలో చప్పిడి ప్రియతమ్ గౌరవ డాక్టరేట్‌ను శుక్రవారం అందుకున్నారని దళిత నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ చప్పిడి ప్రియతమ్ గప్ప సమాజ సేవకుడు అని ఆయన డాక్టరేట్ అందుకోవడం ఆనందదాయకమని అన్నారు. చప్పిడి ప్రియతమ్‌కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాల మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమూరి ప్రకాష్, మాల యువసేన మేడికొండ విద్యాసాగర్, వెంకట రావు తదితర దళిత సంఘాల నాయకులు, మిత్రులు, అభిమానులు ఉన్నారు.

## 4న చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: జులై 4వ తేది ఉదయం 11 గంటలకు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని, కావున వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు తప్పని సరిగా హాజరుకావాలని, మండల స్థాయి అధికారులందరూ వారి వారి నివేదికలతో సమావేశానికి తప్పని సరిగా హాజరుకావాలని ఎంపిడిఓ రాఘవేంద్ర కోరారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచండి



చీరాల రూరల్, మేజర్ న్యూస్: మున్సిపల్ సిబ్బంది పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా విధులను నిర్వర్తించాలని కమీషనర్ కె చక్రవర్తి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో శుక్రవారం పారిశుద్ధ్య మేస్త్రీలతో, నాన్ పబ్లిక్ వర్కర్లతో, ఎలక్ట్రికల్ సిబ్బందితో, ఫిట్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రహదారులపై ఆవులను వదలకుండా యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. అదే విధంగా డివైడర్ల ముందు పెరిగిన చెట్లను ఎప్పటికప్పుడు ప్లాంటింగ్ చేయాలని, డివైడర్లపై ఏర్పాటు చేసిన నీటి మోటర్లు, నీటి సరఫరా చేసే పైపు లైన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి సక్రమంగా పని చేసేటట్లు చూడాలని, వీధి లైట్లు పనిచేసేట్లు చూడాలని తెలిపారు. పట్టణంలోని అన్ని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రత లోపిస్తే సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ స్వీకారానికి హాజరైన గునుపూడి భాస్కర్

పొదిలి, మేజర్ న్యూస్: మంగళగిరి కేంద్ర టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పొదిలి నుండి శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ తన అనుచరులతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ ను కలిసి గునుపూడి భాస్కర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పల్ల శ్రీనివాస్ గునుపూడి భాస్కర్ పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని ,టిడిపి నాయకులు సామి రాజా, ఉప్పు నాగేశ్వరరావు, ఎన్నమూరి నారాయణ, కోటి తదితరులు పాల్గొన్నారు.





## వెలుగు కార్యాలయంలో రికార్డుల పరిశీలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: డ్వాక్రా మండల గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు సంబంధించిన 2023-2024 సంవత్సరానికి నిర్వహించిన రికార్డులను శుక్రవారం ఆడిటర్ యం.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా పొదుపు, సిఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి, వీఆర్ఎఫ్, వాటర్ షెడ్, గ్రామ సంఘాల నిధులు, వెలుగు కార్యాలయం మెయింటెనెన్స్, వివిఏల వేతనాలు తదితర అంశాలకు సంబంధించి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం చెల్లింపులపై రికార్డులు పరిశీలించి ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిటర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు రికార్డు నిర్వహణలో అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా సంఘాలకు సంబంధించిన వివరాలను వెంటనే కంప్యూటరీకరణ చేసుకోవాలని పారదర్శకంగా జవాబుదారీతనంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ శ్రీనివాసరెడ్డి,ఎపియం విద్యాసాగర్, డియంజి సుబ్రహ్మణ్యం, వెలుగు సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, సిబ్బంది, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## చరిత్రపై చెరగని ముద్ర పీవీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: భారతదేశ చరిత్ర ఉన్నంత కాలం పీవీ చరిత్ర నిలిచి ఉంటుందని డా.మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి పట్టణంలోని ఎస్.కె.ఆర్.బధిరుల పాఠశాలలో భారతరత్న మాజీ ప్రధాని పీవీ నరశింహారావు జయంతిని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో జరిగింది. తొలుత పీవీ నరశింహారావు చిత్రపటానికి డా.మద్దాళి మాధవరావు, బధిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా డా.మద్దాళి మాదవరావు మాట్లాడుతూ పీవి నరశింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణ ఫలితంగానే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదన్నారు. ఆయన గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి ప్రధానిగా ఎదిగి దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. భూసంస్కరణల్లో భాగంగా 800 ఎకరాల భూమిని సర్కార్ కు అప్పగించిన గొప్పనాయకుడు పీవీ. విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నతుడు పీవీ అని డా.మద్దాళి కొనియాడారు. త్వరలో చీమకుర్తి పట్టణంలో భారతరత్న పీ.వి.నరశింహారావు విగ్రహాన్ని, గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలను దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేస్తున్నట్లు డా.మద్దాళి మాధవరావు ప్రకటించారు. ఈ సందర్భంగా బధిరుల పాఠశాలలో విద్యార్థులు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఆర్.బధిరుల పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, లక్ష్మణ్ బాబు, బాల గంగాధరరావు, పద్మావతి, సైరాబాను, సుశీల మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవతరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన విశ్రాంత హిందీపండిట్ రుసుంఖాజావళి జ్ఞాపకార్థం కుమారులు మండల టిడిపి నాయకులు, యువనేత ఆర్.కె.వలి బ్రదర్స్ ఆర్థిక సహకారంతో నోటుబుక్స్, స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేసిన అనంతరం ఉపాధ్యాయులు, పలువురు పెద్దలు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతలు ఆర్.కె.వలి బ్రదర్స్ తమతండ్రిగారైన విశ్రాంత ఉపాధ్యాయుడు రుసుం ఖాజావళి జ్ఞాపకార్థం విద్యాభివృద్ధికి చేయూతనిచ్చి సహకారం చేయడం అభినందనీయమని సమాజసేవలలో గ్రామాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు ముందుకు రావాలని ఆర్.కె.వలి బ్రదర్స్‌ను ఆదర్శంగా తీసుకుని పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల వసతుల కల్పనకు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.కె.వలి మాట్లాడుతూ సమజాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని మా తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో అందరి అభిమానాన్ని



పొంది విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి విద్యార్థులను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దారని ఆయన జ్ఞాపకార్థం విద్యాభివృద్ధికి తమవంతు చేయూతనివ్వాలని స్టడీమెటీరియల్ ఇస్తున్నట్లు విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని అన్నారు. ఈసందర్భంగా దాతల కుటుంబ సభ్యులను సత్కరించి పాఠశాల తరపున ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాదాచారి,దాతలు ఆర్.కె.వలి బ్రదర్స్ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు సుజాత, సునీత, బివికె కుమారి, పి.నాయబ్ రసూల్, ప్రసాద్, ఏడుకొండలు, పియంసి చైర్మన్ డి.తిరపతయ్య, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎరిక్షన్ బాబును కలిసిన ఎంపీపీ, టిడిపి నేతలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం వైయస్సార్ పార్టీ మండల పరిషత్ అధ్యక్షురాలుగా తాత్కాలిక బాధ్యతలు చేపట్టిన గొట్టిముక్కుల రిబకమ్మ ఎర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబును మర్యాదపూర్వకంగా మార్కా పురంలో త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కలిశారు. త్రిపు రాంతకం మండలంలోని త్రిపు రాంతకం మండలంలోని మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్య క్షులు అధ్యక్షులు మోటకట్ల శ్రీని వాస్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు ముడి వేముల మాజీ సర్పంచ్ దేవినేని చలమయ్య త్రిపురాంతకం దేవ స్థానం పాలకమండలి మాజీ సభ్యు లు బాలనాసరయ్య అధ్యక్షురాలు భర్త ప్రసాదు మరికొందరితో కలిసి



మార్కాపురంలోని ఎరిక్షన్ బాబు నివాసంలో కలిశారు. త్రిపురాంతకం మండలంలోని గ్రామాల అభివృద్ధికి తగు సహకారాన్ని అందించి అభివృద్ధికి పాటుపడాలని ఎరిక్షన్ బాబును కోరినట్లు సమాచారం. సాధారణంగా మండల పరిషత్తు మాజీ ఎంపీపీ ఆళ్ల అంజనేయ రెడ్డి భార్య సుబ్బమ్మ అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా వైకాపా ప్రభుత్వ హయాంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత వైఎస్ ఆర్ వైకాపాలో అంజనేయ రెడ్డికి మరికొందరికి సఖ్యత లేనందువల్ల తెలు గుదేశం పార్టీ నాయకులు రిబ కమ్మకు అవకాశం ఇచ్చి ప్రభుత్వపరంగా జిల్లా కలెక్టర్ ద్వారా ఈ తాత్కాలిక పదవి బాధ్యతలను నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపా నాయకులు సహాయ సహకారాలు అందించడంతో ప్రస్తుతం వ్యవహారమంతా తారుమారైపోయింది. ఈ విధానం ఎప్పటి దాకా కొనసాగుతుందో వేచి చూడాల్సిందే మరి.



# రైతులకు వ్యవసాయ విధానంపై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఏరువాక కేంద్రం బాపట్ల కోఆర్డినేటర్ ఆర్ మురళీధర్ నాయక్ అధ్యక్షతన దేశాయిపేట, పాపాయిపాలెం గ్రామంలో బీపీటీ 2595(తేజ) రకాన్ని ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ రకాన్ని శాస్త్రవేత్తలు డాక్టర్ రాధాకృష్ణ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ 150 నుండి 155 రోజులు కాల పరిమితి కలవని ఇవి మధ్యస్థ సన్న బియ్యమని, దోమపోటును, తెగుళ్లను కొంత వరకు తట్టుకుం టుందని పంట దశలో చేను పడిపోదని, అన్నానికి అనుకూల రకముని, నేరుగా విత్తుటకు అనుకూలమైనదని అన్నారు. అనంతరం దోసకాయ పొలాన్ని సందర్శించి దోసకాయ దిగుబడి పెరుగుటకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో విఏఏలు మనీషా, వినయ్ స్థానిక రైతులు పాల్గొనడం జరిగినది. అదేవిధంగా జాతీయ మలేరియా నివారణ కార్యక్రమంగా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని, అంగన్వాడి సెంటర్ నందు ఓఆర్ఎస్ ప్యాకెట్ల మీద అవగాహన పెంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అలివేలమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రతిభావంతుల హక్కులపై అవగాహన

మార్కాపురం, మేజర్‌న్యూస్: చైల్డ్ రైట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ల్యాంప్ సహకారంతో ప్రకాశం జిల్లా మార్కాపురం నందు ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నివేదిత రూరల్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ బి కళావతి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభవంతుల హక్కుల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ డాక్టర్ రాహుల్ రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం ఇంకా మార్పు చెందాలని వికలాంగుల అనే పదాన్ని ఉపయోగించకూడదు విభిన్న ప్రతిభవంతులు, దివ్యాంగుల అని పిలవాలని వీరిలో ఒక నైపుణ్యత ఉంటుంది దాని ద్వారా వారు అనేకమైన కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ముద్రించిన ఆంధ్రప్రదేశ్ బాలల విన్నపములతో కూడిన విభిన్న ప్రతిభవంతులు హక్కులు, వారి అవసరాలు గురించి వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. లాంప్ డైరెక్టర్ సాల్మన్ పాల్ మాట్లాడుతూ హక్కులనేవి ప్రతి ఒక్కరికి సమానంగా ఉన్నాయని అయితే వాటిని పొందుకునే విషయంలో దివ్యాంగులు వెనుకబడ్డారని కాబట్టి మా వంతు సహాయ సహకారాలు మేము అందిస్తున్నాము. అంతేకాకుండా విద్య, ఆరోగ్యం విషయంలో వారికి ఆర్థికంగా సహాయం అందిస్తున్నాము. ఇలాంటి అవగాహన సదస్సులు పలు జిల్లాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. లాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ 2016 దివ్యాంగుల చట్టంలో పొందుపరిచిన 21 రకాలైన దివ్యాంగులు, వారికి ఉన్న హక్కులు, సదరం పింఛన మొబిలిటీకి సంబంధించిన పరికరాలను ఏ విధంగా తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ఆర్టీసీ డిపో నుండి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తిగారు దివ్యాంగుల కన్స్ట్రక్షన్ ఫాస్ట్‌లో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ల్యాంప్ సిబ్బంది, ఫ్రెండ్స్ నీడ్ సంస్థ వి.బాలు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకటరామిరెడ్డి, జిల్లా ఎన్జీవో ప్రతినిధులు, ఎన్‌సిసి విద్యార్థులు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.



# విఆర్వోల సమస్యలు పరిష్కరించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల వీ.ఆర్.ఏ.ల మండల కమిటీ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఐనంపూడి సుందరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ప్రధానకార్యదర్శి హజరైన పాలడుగు వివేకానంద మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వీ.ఆర్.ఏలకు చాలా అన్యాయం జరిగింది. 2014 సంవత్సరంలో ఉన్న ప్రభుత్వం విఆర్ఎలకు రూ.4వేలు వేతనం, డిఎ పెంచింది. పెంచిన డిఎను చూచి ఓర్వలేని 2019 ప్రభుత్వం పైశాచికంగా ఒక్కొక్క వీ.ఆర్.ఏ నుంచి రూ.15వేలు నుంచి రూ.18వేలు వరకు సుమారుగా 250 కోట్ల వరకు రివర్సు డిఎ పేరుతో వసూలు చేసిన ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నామని చెప్పారు. మాకు వేతనాలు పెంచిన ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వచ్చినందున మరలా పోరాటం ద్వారా వేతనాలు పెంచుకోవడానికి ఉపయోగించే విధంగా ఉంటుందని హెచ్చరించారు. తదుపరి నూతన కమిటీని ఎంపిక చేసుకొని తహశీల్దార్‌ని కలసి వారినిపరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ, ప్రభాకర్, సుజాత, మాధవి, అనిత, ఈశ్వరమ్మ, మల్లెల కృష్ణ, వీ.ఆర్.ఏలు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్‌కు వినతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రైతాంగ సమస్యలు పరిక్షించాలని త్రిపురాంతకం తహశీల్దార్ కార్యాలయంలో రైతు సంఘం నియోజక వర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా బాణాల రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన సాగు సాయం రైతుకు రూ.20 వేలు ఈ ఖరీఫ్ సీజన్లోనే అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చుల కనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు 3 లక్షల వరకు వడ్డీలేకుండా పావలా వడ్డీలో ఇవ్వాలి అని అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని కోరారు.వీరికి ఏటువంటి పత్రాలు లేకుండా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల క్రింద ఉన్న ప్రధాన కాలువలు, మేజర్, మైనర్ కాలువలతోపాటు డెల్టా ప్రాంతాల్లోని మురుగు నీటి కాలువుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతాంగానికి చెల్లించాల్సిన నిధుల బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలి అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ 4.5 విడతల బకాయిలు అనంతరం వచ్చిన జగనమోహన్ రెడ్డి ప్రభుత్వం చెల్లించలేదు.నూతనంగా ఏర్పడిన తెలుగుదేశ ప్రభుత్వం 4,5 విడుతలుగా రుణమాఫీ నిధులను విడుదల చేసే ఆలోచన చేయాలని కోరారు.రైతులు, కౌలు రైతుల సాగు సాయం ఎకరాకు రూ? 15,000 ఇవ్వాలి. రాష్టంలో అప్పుల భారీన పడిన రైతు, కౌలు రైతలకు



అన్ని రకాల వంట రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రకృతి వ్యవసాయంలో గౌరవ వేతనం పొందే కార్యకర్తల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలి.నేషనల్ డ్యామ్ స్టేఫ్టీ కమిటీ నిర్ధారణ మేరకు శ్రీశైలం ప్రాజెక్టు: దిగువ భాగంలో పడిన లోతైన గుంటను పూడ్చి డ్యాంమ్ రక్షణ చర్యలు చేపట్టాలి అన్నారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిరుమలయ్య,పెద్ద నాసరయ్య, నూర్జహాన్, రంగలక్ష్మమ్మ, భూలక్ష్మి, సుబ్బులు, అచ్చమ్మ, కోటమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన రామచంద్ర యాదవ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు చేయటంలో కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట వేలాదిమంది ప్రజలు ఉద్యమం చేస్తున్న సందర్భముగా మిరియం శ్రీనివాసులు అనే అతను పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయగా పోలీసులు శ్రీనివాసులును కస్టడీకి తీసుకుని కేసు నమోదు చేశారు. అప్పటి నుండి ప్రతి నెల కోర్టుకు తిరుగుతూ చాలా ఇబ్బందులు పడ్డానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జడ్జి ఫైన్ వేసి శుక్రవారం కేసు కొట్టి వేశారని, ఫైన్ వేసిన రూ.10వేలు నగదును




బీ.సీ.వై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆర్థిక సహాయం చేసినందుకు ఆయనకు శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పార్టీని మరింత బలోపేతం చేస్తాం

## ఏపి తెదేపా అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు అన్నారు.శుక్ర వారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి ఎన్టీ ఆర్ భవన్‌లో ఏపీ టిడిపి అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయ కత్వంలో తెదేపా రాష్ట్ర అధ్య క్షుడు పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో గ్రామ గ్రామాన పార్టీని మరింత బలోపేతం చేస్తామని,ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ కార్యకర్తని అని ఎంతో గర్వంగా చెప్పుకునే విధంగా తయారు చేస్తామని వివరించారు. గత వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో తెదేపా కు చెందిన ఎందరో కార్య కర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశారని, ఎందరినో కేసులు పెట్టి ఇరికించారని అయినా ఏమాత్రం భయపడకుండా తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని తెలియజేశారు.

## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన తిరువీధుల



బాపట్ల మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో ఏపీ టిడిపి అధ్యక్షుడి గా పల్లా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి హాజరై శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్.ఈ సందర్భంగా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లోని యానాదుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా యానాది కులం వారు ఆర్థికంగా ఎదగడానికి, యానాది కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో తమరు కూడా సహాయం చేయాలని వారిని కోరడం జరిగినది, మా యానాదులు 10లక్షల జనాభా కలిగిన ప్లేన్ ఏరియా ట్రైబల్స్, మాకు రాష్ట్ర ఎస్టీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్, టీడీపీ మెయిన్ కమిటీ లో కనీసం ఇద్దరికి పార్టీ పదవులు ఇచ్చి, యానాదులను రాజకీయంగా ఎదగడానికి మీ వంతు సహయం చేయాలని పల్లాని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# పాడి రైతుల అభ్యున్నతే హెరిటేజ్ ధ్యేయం: నారా భువనేశ్వరమ్మ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పాడి రైతుల అభివృద్దే ధ్యేయంగా హెరిటేజ్ సంస్థ ముందుకు సాగుతున్నదని హెరిటేజ్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరమ్మఅన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని హెరిటేజ్ డైరీ కి ఆమె విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె ప్లాంటులోని అన్ని విభాగాలను ఆమె పరిశీలించారు.రికార్డులను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వారికి సకాలంలో పేమెంట్లు అందించేందుకు హెచ్ పి సి సెంటర్లు ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.పశువులకు కావలసిన పశువుల దాణాను సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు.పశువులకు,లేగ దూడలకు అవసరమైన మందులు సకాలంలో అందించాలన్నారు. అదేవిధంగా రైతులకు ప్రమాద బీమా, పశువులకు సబ్సిడీపై భీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.అవసరమని రైతులు కోరిన వెంటనే డైరీ డాక్టర్ను గ్రామాలకు పంపించాలన్నారు. గ్రామాలలో పాలు సేకరించే పాల కేంద్ర నిర్వాహకులకు ప్రతి పది రోజులకు నగదు బిల్లులు సక్రమంగా చెల్లించాలని ఆమె తెలిపారు. నాణ్యమైన పాలను సేకరించి, వినియోగదా రులకు నాణ్యమైన పాలు పెరుగు,ఇతర పదార్థాలను అందించే విధంగా డైరీ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. తొలుత భువనేశ్వరమ్మకు డైరీ



సిబ్బంది సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ షేక్ ఖాదర్ వలీ, సూపర్వైజర్ జొన్న నాగేశ్వరరావు, ఆపరేటర్ ఎన్ నాగరాజు, ల్యాబ్ అసిస్టెంట్ ఎల్ శాంతి బాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ






ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారీ స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోదాములను శుక్రవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోదాము షట్టర్లకు వేసిన సీలును ఓపెన్ చేసి లోపలి పరిస్థితిని పరిశీలించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో వినియోగించని (నాన్ పోల్డ్) ఈవీఎంల పరిస్థితిని ఆమె ప్రత్యక్షంగా చూసి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నాన్ పోల్డ్ ఈవీఎంలు 1600 ఇక్కడ భద్రపరి చినట్లు అధికారులు ఆమెకు వివరించారు. ఈవీఎంల పరిస్థితి, ఇక్కడ కల్పిస్తున్న భద్రత, సీసీటీవీల ద్వారా పర్యవేక్షిస్తున్న విధానంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వీటికి సంబంధించిన నివేదికను ఎన్నికల సంఘానికి పంపుతామని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇంచార్జి డిఆర్ఓ విశ్వేశ్వరరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాలేషా (టిడిపి), రాజశేఖర్ (బిజెపి), రసూల్ (కాంగ్రెస్), సుదర్శనరావు (ఆప్), సయ్యద్ హనీఫ్ (సిపిఎం), జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# 30న దర్శిలో ఉచిత మెగా వైద్య శిబిరం



- -గొట్టిపాటి లక్ష్మీ సారథ్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలకు శ్రీకారం
- -గడియార స్తంభం సెంటర్, ప్రభుత్వ హై స్కూల్లో శిబిరం
- -ఉ. 9 గంటల నుండి సా. 4 గంటలకు వైద్య శిబిరం నిర్వహణ
- -శిబిరంలో 20 మంది స్పెషలిస్ట్ వైద్య బృందం
- - దర్శి నియోజకవర్గ ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- - టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపు

దర్శి, మేజర్‌న్యూస్ : దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈ నెల 30న మెగా ఉచిత వైద్య శిబిరానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం అద్దంకి రోడ్, గడియార స్తంభం సెంటర్, గవర్నమెంట్ హైస్కూల్ ఆవరణలో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు వరకు కొనసాగుతుంది. ఈ శిబిరంలో చూపించుకునే వారికి ఉచితంగా ఒ.పి, కన్సల్టేషన్, స్కానింగ్, ఎక్స్ రే, మందులు ఇవ్వబడునని తెలిపారు. ఇ.సి.జి., షుగర్, బి.పి పరీక్షలు చేయబడును అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఇన్సూరెన్స్, ఈ.హెచ్.ఎస్ ద్వారా ఆపరేషన్లు ఉచితంగా చేయబడునన్నారు. ఈవైద్య శిబిరం లో 20 మంది స్పెషలిస్ట్ డాక్టర్‌లు పాల్గొంటారని తెలిపారు. దరిశి నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గొట్టిపాటి లక్ష్మి సూచించారు.

**వైద్య బృందం వీరే.....**

డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు (జనరల్ సర్జన్) హెర్నియా, అపెండిక్స్, థైరాయిడ్, పైల్స్, కడుపులో కణతల సమస్యలకి చికిత్స, డాక్టర్ లలిత్ సాగర్ కడియాల (యూరాలజీ) కిడ్నీ రాళ్ల, పోస్ట్ గ్రంధి సమస్యలు, మూత్రం సమస్యలకు చికిత్స, డాక్టర్ లక్ష్మి గొట్టిపాటి (గైనకాలజీ), గర్భిణీలు, సంతానంలేమి, గర్భసంచి కణతలు, నెలసరి సమస్యలకు చికిత్స, డాక్టర్ శ్రీరామినేని సుధీర్ (న్యూరాలజీ) పక్షవాతం, తలనొప్పి, మూర్ఛ వ్యాధి, నరాల సమస్యలకు చికిత్స, డాక్టర్ కడియాల హిందూజ (ఎండ్రోక్రైనాలజీ) (సిమ్స్ హాస్పిటల్) షుగర్, బిపి, థైరాయిడ్, ఊబకాయం, హార్మోన్ సమస్యలకు చికిత్స, డాక్టర్ కొనికినేని బ్రహ్మేశ్వరరావు (ఆర్థోపెడిక్ సర్జన్) మోకాళ్ళ నొప్పులు, విరిగిన ఎముకలకు చికిత్స, తొంటి, మెడ నొప్పి సమస్యకు చికిత్స, డాక్టర్ లింగా అప్పారావు (యూరాలజీ) కిడ్నీలో రాళ్ళు, మూత్ర సమస్యలకు చికిత్స, డాక్టర్ సాహితీ పిన్నింటి (గైనకాలజీ) డాక్టర్ దీపిక లగడపాటి (గైనకాలజీ), డాక్టర్ శాఖమూరి బాజీ బాబు (కార్డియాలజీ) గుండెపోటు, ఆయాసం, వంటి సమస్యలకు చికిత్స, డాక్టర్ కోసూరి శ్రీనివాస్(నెఫ్రాలజీ) కిడ్నీ సంబంధిత సమస్యలకు చికిత్స, డాక్టర్ ఐలా శ్రీనివాస్ (గ్యాస్ట్రో ఎంట్రా లజీ) గ్యాస్ ట్రబుల్, లివర్, పేగు సమస్యలకు చికిత్స, డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి (పల్మో నాలజీ) నెమ్ము, ఊపిరితిత్తుల సమస్యలు చికిత్స, డాక్టర్ బండ్ల రామచంద్ (డెంటల్ సర్జన్) దంతనొప్పి పుచ్చుపళ్ల సమస్యలకు చికిత్స, డాక్టర్ యలవర్తి స్పందన (పీడియాట్రిక్స్) చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ పచ్చవ విజేత (పీడియా ట్రిక్స్) చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ మిన్నెకంటి సునీల్ కుమార్ (రేడియాలజీ) అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేస్తారు. డాక్టర్ బోరుగడ్డ ప్రదీప్ విజయ్ కుమార్ (జనరల్ సర్జన్), డాక్టర్ వై ఫణింద్రరెడ్డి, (ఆప్తమాలజీ) కంటి చుక్కలాలు, కంటిచూపు సమస్యలకు చికిత్స, క్యాన్సర్ స్క్రీనింగ్ - ఒమేగా హాస్పటల్ (గుంటూరు).



## టిడిపి నూతన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావును కలిసిన నూకసాని

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రతెలుగుదేశంపార్టీ అధ్యక్షునిగా గాజు వాక శాసనసభ్యుల పల్లా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. అనంతరం పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎంఎల్ఎస్ గోడౌన్‌లో తనిఖీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాలతో శుక్ర వారం ఒంగోలులోని ఎంఎల్ఎస్ గోడౌన్‌ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేశారు. గోడౌన్‌లో సరుకు లను పరిశీలించారు. డీలర్స్‌కి కాటా వేసి సరుకులు పంపిణి చేస్తున్నారా...? లేదా...? అని అడిగి తెలుసుకున్నారు. డీలర్స్‌కి సరుకుల పంపిణీ వేగవంతం చేయాలని గోడౌన్ ఇన్‌చార్జ్ ఆర్. అంజనేయ నాయక్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆర్‌విఎస్ కృష్ణమోహన్, ఒంగోలు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఊతకొలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# 'నేను బడికి పోతా'లో ఎంఈఓ తులసి మల్లికార్జున నాయక్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారి-1 కె.తులసి మల్లికార్జున నాయక్ లెళ్ళపల్లి గ్రామంలో నేను బడికి పోతా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మొదట నేను బడికి పోతా బ్యానర్‌తో మానవహారం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలో ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం డోర్ టు డోర్ సర్వేలో పాల్గొని డ్రాపోటాని విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అదే గ్రామంలో ఉన్న పాఠశాలలో విద్యార్థులను తిరిగి చేర్చాలని చెప్పడం జరిగింది జరిగినది. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి, విద్య ప్రాముఖ్యత, 100శాతం ఎన్రోల్మెంట్ జరగాలని, బడిబయట విద్యార్థులు ఎవరు ఉండకూడదని మండల విద్యాశాఖ అధికారి వివరించారు. పాఠశాల జరుగుతున్న విద్యాప్రదేశ్ 90 డేస్ ప్రోగ్రాం జరుగుతున్న తీరును పరిశీలించి, నూతనంగా పాఠశాల జరిన విద్యార్థుల



సామర్థ్యాలను పరిశీలించడం ను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు బద్రి శ్రీనివాసులు, సర్పంచ్ వెంకటమ్మ వెంగల్ రెడ్డి, ఇంజనీరింగ్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# గోపీకృష్ణ పాడే మోసిన ఎమ్మెల్యే నరేంద్ర

### గోపికృష్ణ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు

### బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

కర్లపాలెం, మేజర్‌న్యూస్ :ఉన్నత విద్యను అభ్యసించి కన్న తల్లిదండ్రులను,కట్టుకున్న భార్యను ఎంతో గౌరవంగా చూసుకోవాలనే ఆలోచనతో దేశం విడిచి అమెరికా దేశం వెళ్లి ఉద్యోగం చేసుకునే క్రమంలో గోపీకృష్ణ హత్యకు గురి కావడం తనను తీవ్ర బాధకు గురిచేసిందని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన గోపీకృష్ణ కొన్ని రోజుల కిందట అమెరికాలో హత్యకు గురైన సంగతి అందరికీ తెలిసిన విషయమే. గోపీకృష్ణ మృతదేహం అమెరికా నుండి శుక్రవారం తెల్లవారుజామున యాజలి గ్రామానికి చేరుకోవడంతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మృతిని నివాసానికి చేరుకొని మృతదేహానికి ఘన నివాళులర్పించారు.శవ యాత్రలో పాల్గొని గోపీకృష్ణ పాడే మోశారు.కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు.గోపీకృష్ణ లేని లోటును తీర్చలేమని కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని భరోసా కల్పించారు. చిన్న వయసులోనే గోపీకృష్ణ మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటును మిగిల్చిందన్నారు.అనేక దేశాలలో తెలుగువారైనా యువతి, యువకులు చదువుకుంటూ ఎందరో ఉద్యోగాలు చేసుకుంటూ జీవిస్తున్నారని వారందరూ కూడా ఎంతో జాగ్రత్తగా ఉంటూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని కోరుతున్నామన్నారు. ఏదైనా చిన్నపాటి సమస్య ఉన్న విదేశాల్లో ఉన్న సంబంధిత శాఖల అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించుకోవాలని వివరించారు. ఈ శవయాత్రలో తెదేపా,బీజేపీ జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.



# యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు లో యుటిఎఫ్ హనుమంతునిపాడు మండల శాఖ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరం యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపియన్ నిర్వహించారు. మండల ంలో మొత్తం 130 మంది యుటిఎఫ్ సభ్యత్వాలుగా చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె కాజా రహమతుల్లా రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ఉమామహేశ్వరి తెలిపారు. సభ్యత నమోదులో హనుమంతుని పాడు శాఖ అధ్యక్ష కార్యదర్శులు మూరక శేషారెడ్డి, ఎం.బ్రహ్మయ్య సీనియర్ నాయకులు కే.కృష్ణమూర్తి, కే.వెంకటేశ్వర్లు, ఎస్కే జిలాని, ఎస్.ప్రసాద్ రెడ్డి, ఎంఈ నారాయణరెడ్డి, ముఖ్య కార్యకర్తలు నాగార్జున రెడ్డి, చిన్నపరెడ్డి, ఎస్.కె గౌస్ బాషా, వి.శివకుమార్, మహిళా కార్యకర్తలు, సిహెచ్ ఉదయశ్రీ, ఉమా, సుఫియా తదితరులు పాల్గొన్నారు.

# మరిచిపోయిన బ్యాగు ప్రయాణికురాలికి అప్పగింత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నల్లబండకు చెందిన షేక్ రీషెం నంద్యాల నుండి గిద్దలూరు రైల్వే స్టేషన్‌కు కాచిగూడ రైలులో చేరుకున్న తర్వాత పిల్లలను, లగేజీని దించుకునే సమయంలో బ్యాగును మర్చిపోవడం జరిగింది. రైలు గిద్దలూరు నుండి వెళ్ళిపోయిన తరువాత ఇంటికి వెళ్ళి బ్యాగును మర్చిపోయినట్లు గమనించి వెంటనే గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి తెలియచేయడం జరిగింది. వెంటనే స్పందించిన గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ ఏస్. శేషయ్య, గిద్దలూరు రైల్వే స్టేషన్ మాస్టర్ డి.దానమయ్యలు తర్లుపాడు రైల్వే స్టేషన్ మాస్టర్‌కి విషయాన్ని తెలియజేయడం జరిగింది. తర్లుపాడు రైల్వే స్టేషన్ మాస్టర్, వారి సిబ్బంది కూడా వెంటనే స్పందించి తర్లపాడు రైల్వే స్టేషన్లో రైలు ఆగిన వెంటనే మహిళా బోగి నందు బాధిత మహిళ చెప్పిన వివరాల మేరకు పోగొట్టుకున్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత బాధితురాలిని గిద్దలూరు రైల్వే స్టేషన్‌కు పిలిపించి బ్యాగును గిద్దలూరు రైల్వే స్టేషన్ మాస్టర్ డి.దానమయ్య, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ ఎస్.శేషయ్యల సమక్షంలో బాధితురాలు షేక్ రీషెం పోగొట్టుకున్న బ్యాగును తెరిచి చెక్ చేయగా అందులో బంగారు కమ్మలు, వెండి ఉంగరం, వన్ గ్రామ్ గోల్డ్ గొలుసు కలిగిన బ్యాగును బాధితురాలికి అందజేయడం జరిగింది. వెంటనే స్పందించి తను పోగొట్టుకున్న బంగారు, వెండితో కూడిన బ్యాగును తనకు అప్పగించిన గిద్దలూరు రైల్వే స్టేషన్ మాస్టర్ డి.దానమయ్య, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ ఎస్.శేషయ్య వారి సిబ్బందికి, తర్లుపాడు రైల్వే సిబ్బందికి బాధితురాలు షేక్. రీషెం ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గొడ్లపాడు పంచాయతీలోని తూర్పు కోడి గుడ్లపాడు ఎస్సీ పాలెం, పోతవరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దారపనేని కొండబాబు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దారపనేని అంకయ్య, అద్దంకి ఫణికుమార్, ఆలూరి నవీన్, ఆలూరి నారయ్య, తాళ్ళూరి సుబ్బయ్య, ఏసోబు, కన్నయ్య, సంజీవ్, తాతపూడి జాన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డయేరియా ప్రబలకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో డయేరియా క్యాంపెయిన్ - 2024 కార్యక్రమంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమావేశం నిర్వహించారు. జులై 1వ తేదీ నుండి ఆగష్టు 31వ తేదీ వరకు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల వలన త్రాగు నీరు కలుషితం అవుతోంది. అలాంటి కలుషిత నీళ్ళు త్రాగడం వలన అతిసార రక్త విరోచనాలు, టైపాయిడ్ మొదలైన వ్యాధులు వస్తున్నాయని వివరించారు. కలుషిత నీళ్ళు త్రాగకుండా ప్రజల్లో అవగాహన కల్పించి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. సురేష్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. ఎన్ఎస్ మూర్తి, డా. బాలాజీ నాయక్, డిపివో టి. ఉషారాణి, డిఈవో సుభద్ర దేవి, ఐసిడిఎస్ పిడి కె. మాధురి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మదార్ అలి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో దళిత ఉద్యోగులపై దాడులు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పేరు చెప్పుకొని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో దళిత కార్మికులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు కంకణాల వెంకట్రావు మున్సిపల్ అధికారులను కోరారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్లో పనిచేస్తున్న పొరుగు, ఒప్పంద కార్మికులను ఎవరిని తొలగిం చమని కాని, ఉద్యోగాలకు రానివ్వద్దని కాని ప్రత్యేకంగా దళిత కార్మికులను తొలగించమని కాని, ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. మౌఖికంగా ఎవరితోను చెప్పలేదు. గుర్తు తెలియని కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులమని చెప్పుకొని 4,5 డివిజన్లలో, మిగతా డివిజన్లలో పనిచేస్తున్న ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులని కోవిడ్ సమయంలో ప్రభుత్వము ద్వారా నియమించబడిన కార్మికులను తొలగించమని వేధింపులకు గురి చేస్తున్నారు. ఎమ్మెల్యే దామచర్ల పేరు చెప్పుకొని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కమీషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా ముప్పాళ్ళలో శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం



నాగులుప్పలపాడు, మండలం లోని ఎం.ముప్పాళ్ళలో వేంచేస ివున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి 13వ వార్షికోత్సవ సువర్చల అభయాంజనేయ స్వామి ఉత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. స్వామివారికి అభి షేకం, హోమ పూజలు నిర్వహించారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణ పఠనం చేశారు. గ్రామ సర్పంచి వైకుంఠ పద్మశ్రీ, వీరాంజనేయులు ఉభయ దాతలు వ్యవహరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

**నేడు సువర్చల అభయాంజనేయ స్వామి వారి కళ్యాణం...**

ముప్పాళ్ళలో శ్రీ అభయాంజనేయ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో 13వ వార్షిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం 9గం.లకు స్వామి వారి శ్రీ సువర్చల అభయాంజనేయ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగును. ఈ సువర్చల కళ్యాణ ఉత్సవం ముప్పాళ్ళలో జరగడం విశేషం. అనంతరం అన్నదానం నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విశేషంగా జరిగే సువర్చల అభయాంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందగలరని దేవస్థానం కమిటీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామంలో సీతారాముల కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు కన్నుల పండుగగా నిర్వహించిన తంతును తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ సీతారాముల స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న రాగి, వేప చెట్టుకు ముందుగా కళ్యాణం నిర్వహిం చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, దుద్దుకూరి యోగానంద్, దుద్దుకూరి మల్లికార్జున, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో ఆకుపాటి పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశికక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పూజలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.